# చేరువ

విజయవాడ పోలీస్ సమాచార స్రవంతి మాస పత్రిక

సంచిక – 63 | మార్చి – 2024 | పేజీలు : 4 | వెల : అమూల్యం (ప్రైవేట్ సర్క్యులేషన్)

## సెంట్రల్ డివిజన్

**అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీసు**
శ్రీ పి.భాస్కర్ రావు, 9440627035

**ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీసు మాచవరం పోలీసు స్టేషన్**
శ్రీ బి.గుణరాం, 9440627053

**ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీసు పటమట పోలీసు స్టేషన్**
శ్రీ డి.కె.యన్.మోహన్ రెడ్డి, 9440627036

**ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీసు గుణదల పోలీసు స్టేషన్**
శ్రీ వాసిరెడ్డి శ్రీనివాస్, 9440627219

**సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీసు మాచవరం పోలీసు స్టేషన్**
శ్రీ జి.శంకర రావు, 9032709969

**సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీసు మాచవరం పోలీసు స్టేషన్**
శ్రీ ఏ.వి.శ్రీనివాస్, 8919063023

**సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీసు పటమట పోలీసు స్టేషన్**
శ్రీ వై.వి.శాతకర్ణి, 9041365933

**సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీసు పటమట పోలీసు స్టేషన్**
శ్రీ సి హెచ్.కె.దుర్గా ప్రసాద్, 9110756947

**సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీసు గుణదల పోలీసు స్టేషన్**
శ్రీ వి.వెంకట రావు, 8008477411

**ఉమెన్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీసు గుణదల పోలీసు స్టేషన్**
శ్రీమతి కె.పూర్ణిమ రమణి, 7993153107

**ఉమెన్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీసు పటమట పోలీసు స్టేషన్**
శ్రీవల్లి పద్మ, 7396938510

**సెంట్రల్ డివిజన్ ఏ.సి.పి ఆఫీస్ నెంబర్**
0866–2496433

**పటమట పోలీసు స్టేషన్ నెంబర్**
0866–2542333

**మాచవరం పోలీసు స్టేషన్ నెంబర్**
0866–2495333

**గుణదల పోలీసు స్టేషన్ నెంబర్**
0866–2577776

### ఫిబ్రవరి నెలలో సి.సి.ఫుటేజ్ ద్వారా ఛేదించిన కేసులు

- రోడ్డు ప్రమాదాలు – 5
- మిస్సింగ్‌లు – 17
- దొంగతనాలు – 19
- ఇతర కేసులు – 7

### ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమీషనరేట్ వాట్సాప్ నెంబర్

**7328909090**

# సాధారణ ఎన్నికల నేపధ్యంలో స్ట్రాంగ్ రూమ్స్ మరియు కౌంటింగ్ కేంద్రాల పరిశీలన

ఎన్.టి.ఆర్.జిల్లా 2024సం. సాధారణ ఎన్నికల నేపధ్యంలో ఎన్నికలను అత్యంత పారదర్శకంగా, జవాబుదారీ తనంతో నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు చేస్తున్న ఏర్పాట్లలో భాగంగా ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, స్ట్రాంగ్ రూం, కౌంటింగ్ కేంద్రాలను గుర్తించి ప్రతిపాదనలు పంపి వీటిల్లో పూర్తి స్థాయిలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేయడం జరుగుతుంది. ఈ నేపధ్యంలో నగర పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా టాటా ఐ.పి.ఎస్., గారు మరియు జిల్లా కలెక్టర్ శ్రీ డిల్లీ రావు ఐ.ఏ.ఎస్.గారు, జాయింట్ కలెక్టర్ శ్రీ సంపత్ కుమార్ ఐ.ఏ.ఎస్.గారు మరియు ఇతర ఉన్నతాధికారులు కలిసి ఇబ్రహీంపట్నం మండలం, జూపూడిలోని నోవా కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, నిమ్రా కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, నిమ్రా కాలేజ్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ భవనాలను పరిశీలించారు. స్ట్రాంగ్‌రూమ్‌లు, కౌంటింగ్ కేంద్రాలకు అవసరమైన ఏర్పాట్లపై చర్చించి, తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై అధికారులకు సూచనలిచ్చారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా టాటా ఐ.పి.ఎస్., గారు మాట్లాడుతూ... విజయవాడ సెంట్రల్, విజయవాడ పశ్చిమ, తిరువూరు, నందిగామ నియోజవర్గాల ఓట్ల కౌంటింగ్‌కు నోవా కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీని.. అదే విధంగా జగ్గయ్యపేట, విజయవాడ తూర్పు నియోజకవర్గాలకు నిమ్రా కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీని.. మైలవరం నియోజకవర్గానికి నిమ్రా ఇన్‌స్టిట్యూట్



ఆఫ్ మెడికల్ సైన్సెస్‌ను ప్రతిపాదించినట్లు వివరించారు. పరిసర ప్రాంతాలలో నిరంతర సీసీ కెమెరాల నిఘా, ప్రత్యేక సాయుధ బలగాల పహారా, బ్యారికేడింగ్ ఏర్పాట్లు చేయడం పోలింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం కట్టుదిట్టమైన భద్రతతో ఈవీఎంలను స్ట్రాంగ్‌రూంలకు చేర్చి భద్రపరచడం, అనంతరం వాటిని కౌంటింగ్ కేంద్రాలకు చేర్చడం, కౌంటింగ్ ప్రక్రియ మొదలగు అంశాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు మరియు విమర్శలకు తావులేకుండా అన్ని శాఖల సమన్వయంతో సమర్ధవంతంగా మరియు పకడ్బందీగా పటిష్ట ప్రణాళికతో బందోబస్తు ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు.

## రూరల్ డివిజన్ డి.సి.పి.గా శ్రీ కె.శ్రీనివాస రావు ఐ.పి.ఎస్.



విశాఖపట్నం డి.సి.పి.గా పనిచేస్తూ సాధారణ బదిలీలో భాగంగా శ్రీ కె.శ్రీనివాస రావు ఐ.పి.ఎస్. గారు ఎన్.టి.ఆర్ జిల్లా రూరల్ డివిజన్ డి.సి.పి. గా బదిలీ అయినారు.ఈ నేపధ్యంలో ఎన్.టి.ఆర్ జిల్లా రూరల్ డివిజన్ డి.సి.పి. కార్యాలయము నందు శ్రీ కె.శ్రీనివాస రావు ఐ.పి.ఎస్. గారు డిప్యూటీ పోలీస్ కమీషనర్ గా బాధ్యతలను స్వీకరించి, అనంతరం పోలీస్ కమీషనర్ వారి కార్యాలయంలో నగర పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా టాటా ఐ.పి.ఎస్., గారిని మర్యాదపూర్వకంగా కలిసినారు.

## ఎన్.టి.ఆర్.జిల్లా నందు లా & ఆర్డర్ డి.సి.పి.గా బాధ్యతలు



శ్రీ కృష్ణకాంత్ పాటిల్, IPSగారు, కర్నూలు SEBలో అదనపు ఎస్.పి.గా పనిచేస్తూ సాధారణ బదిలీల నేపథ్యంలో ఎన్.టి.ఆర్.జిల్లాకు లా & ఆర్డర్ డి.సి.పి. గా బదిలీ అయి భాద్యతలు స్వీకరించినారు. అనంతరం, పోలీస్ కమీషనర్ వారి కార్యాలయము నందు నగర పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా టాటా ఐ.పి.ఎస్.గారిని మర్యాదపూర్వకంగా కలిసినారు.

## గుణదల మేరీ మాత ఉత్సవాలు

ది.09.02.2024న నగర పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా టాటా ఐ.పి.ఎస్.గారు. ఎన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ నగరంలో ది.09.02.2024 నుండి ది.11.02.2024 వరకు జరిగిన గుణదల మేరీ మాత ఉత్సవాలలో ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా వుండేందుకు ఏర్పాటు చేసిన బందోబస్త్ ఏర్పాట్లలలో లా & ఆర్డర్ బందోబస్త్ ఏర్పాట్లను, ట్రాఫిక్ బందోబస్త్ ఏర్పాట్లను మరియు పార్కింగ్ ఏర్పాట్లను స్వయంగా పరిశీలించి అధికారులకు, సిబ్బందికి మరియు టెంపుల్ నిర్వాహకులకు తగు సూచనలు మరియు సలహాలను అందించారు.



# దొంగతనాల బారిన పడకుండా జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన

నగర పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా టాటా, ఐ.పి.ఎస్., గారి ఆదేశాల మేరకు క్రైమ్ ఏ.డి.సి.పి. శ్రీ ఎం.కృష్ణ మూర్తి నాయుడు గారి పర్యవేక్షణలో సి.సి.ఎస్. ఇన్స్పెక్టర్ శ్రీ వై.రాంబాబు గారు, శ్రీ డి. గోవిందరాజులు గారు వారి సిబ్బందితో కలిసి నగరంలోని ముఖ్య ప్రదేశాలలో ప్రజలు దొంగతనాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ నేపథ్యంలో ది.17.02.2024 న కృష్ణలంక పోలీస్ స్టేషన్ పరిధిలోని పండిట్ నెహ్రూ బస్టాండ్ నందు ప్రయాణికులకు దొంగతనాలు ఏవిధంగా జరుగుతాయి. నేరాలు జరుగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి, డైయల్ 100, 112, ఎల్.హెచ్.ఎమ్.యస్. మరియు దిశ యాప్ వలన కలిగే ఉపయోగాలు గురించి సిబ్బందితో కలసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.




**డి.సి.పి. లా & ఆర్డర్ ఈస్ట్ జోన్ ఆదిరాజ్ సింగ్ రాణా గారు**



**డి.సి.పి. లా & ఆర్డర్ వెస్ట్ జోన్ టి.హరికృష్ణ గారు**



**సి.ఎ.ఆర్ ఏ.డి.సి.పి.గా కుంభా కోటేశ్వరరావు గారు**



**సి.ఎ.ఆర్. ఎ.సి.పి.గా ఎం.డి.హెచ్.ప్రేమ్ కుమార్ గారు**



# ఎన్.టి.ఆర్.జిల్లాకు బదిలిపై వచ్చిన అధికారులు ఏ.సి.పి. లుగా బాధ్యతలు

వేరు వేరు జిల్లాలలో డి.ఎస్.పి.లు గా పనిచేస్తూ సాధారణ బదిలీల నేపథ్యంలో ఎన్.టి.ఆర్.జిల్లా ఏ.సి.పి.లుగా బదిలి అయినారు. డా.బి.రవి కిరణ్, ఎన్.టి.ఆర్.జిల్లా సౌత్ జోన్ ఏ.సి.పి.గా పనిచేస్తూ బదిలీపై ఎన్.టి.ఆర్.జిల్లా నందిగామ డివిజన్‌కి ఏ.సి.పి.గా భాధ్యతలు స్వీకరించినారు. శ్రీ ఎస్.మురళీమోహన్ గారు, డి.ఎస్.పి., దిశా, అమలాపురం, డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో డి.ఎస్.పి. పనిచేస్తూ, ఎన్.టి.ఆర్.జిల్లా మైలవరం డివిజన్ కి ఏ.సి.పి.గా భాధ్యతలు స్వీకరించినారు. శ్రీ డి.ఎన్.వి. ప్రసాద్ గారు, డి.ఎస్.పి, ఇంటెలిజన్స్‌లో పనిచేస్తూ, ఎన్.టి.ఆర్.జిల్లా నార్త్ డివిజన్ కి ఏ.సి.పి.గా భాధ్యతలు స్వీకరించినారు. పోలవరం సబ్ డివిజిన్ నందు డి.ఎస్.పి.గా పనిచేస్తున్న శ్రీ జి.రత్న రాజు గారిని ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమీషనరేట్ సౌత్ జోన్ ఏ.సి.పి.గా భాధ్యతలు స్వీకరించినారు. చిత్తూరు జిల్లా ఎస్.బి. నందు డి.ఎస్.పి.గా పనిచేస్తున్న శ్రీ ఎస్.డి.తేజేశ్వర రావు గారిని ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమీషనరేట్‌లో సైబర్ క్రైమ్ ఏ.సి.పి.గా బదిలీ చేయడం జరిగింది. శ్రీ జి.రత్న రాజు గారు సౌత్ ఏ.సి.పి. గారి కార్యాలయం నందు మరియు శ్రీ ఎస్.డి.తేజేశ్వర రావు గారు సైబర్ క్రైమ్ కార్యాలయం నందు ఏ.సి.పి.లుగా బాధ్యతలను స్వీకరించినారు. అనంతరం పోలీస్ కమీషనర్ వారి కార్యాలయం నందు నగర పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా టాటా ఐ.పి.ఎస్., గారిని మర్యాదపూర్వకంగా కలిసినారు.













## విజయవాడ పోలీసుల సమగ్ర దర్యాప్తు - వేగవంతంగా శిక్షలు

- ✔ మాచవరం పోలీస్ స్టేషన్ 2023 సం॥లో కన్నతండ్రి మైనర్ బాలిక అయిన తన కూతుర్ని అత్యాచారం చేసిన కేసులో నిందితుడిపై నేరం ఋజువైనందున ది.06.02.2024న విజయవాడ POC-SO Court, జడ్జి గారు నిందితుడికి జీవితకాల జైలు శిక్ష మరియు రూ. 50,000/- జరిమానా విధిస్తూ, జరిమానా మొత్తం బాలికకు చెందే విధంగా, మరియు బాధిత బాలికకు రూ. 5 లక్షల రూపాయలు నష్టపరిహారం వచ్చేవిధంగా చూడాలని డిస్ట్రిక్ట్ లీగల్ సెల్ సర్వీస్ అధారిటీ వారిని ఆదేశించడం జరిగింది.
- ✔ సత్యనారాయణపురం పోలీస్ స్టేషన్లో 2018సం॥లో విధి నిర్వాహణలో వున్న ప్రభుత్వ ఉద్యోగి యొక్క విధులకు ఆటంకం కలిగిస్తూ, గాయపరిచి మరియు హత్యాయత్నం చేసిన కేసులో నింధితుడికి నేరం ఋజువైనందున ది.06.02.2024న 12వ అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జ్ గారు నిందితునికి 3 సం॥లు జైలు శిక్ష విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.
- ✔ కృష్ణలంక పోలీస్ స్టేషన్ 2020 సం॥లో హత్య కేసులో నిందితుడిపై నేరం ఋజువైనందున ది.16.02.2024న మహిళా సెషన్స్ కోర్ట్ కం ఐదవ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్ట్ జడ్జి గారు. నిందితుడికి జీవిత ఖైదు మరియు 2,000/- జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.
- ✔ భవానీపురం పోలీస్ స్టేషన్ లో 2017సం॥లో పెళ్లి చేసుకుంటానని నమ్మించి మానభంగం చేసి మోసం చేసిన కేసులో నిందితుడి పై నేరం ఋజువైనందున ది.29.02.2024న మహిళా సెషన్స్ కోర్ట్ కం ఐదవ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్ట్ జడ్జి నిందితుడికి పది సంవత్సరాలు కఠినకారాగార జైలు శిక్ష విధించడం జరిగింది.
- ✔ ది.26-02-2024న 2వ మరియు 4వ ట్రాఫిక్ పోలీసు వారు మొత్తం 23 కేసులలో మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులను సంబంధిత ఎనిమిదవ అడిషనల్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్ట్ లో ప్రవేశపెట్టగా, గౌరవ న్యాయమూర్తి గారు ఒక్కొక్కరికి రూ.10,000/- చొప్పున జరిమానా విధించడం జరిగింది.
- ✔ ది.29-02-2024 వ తేదిన 2వ మరియు 4వ ట్రాఫిక్ పోలీసు వారు మొత్తం 46 కేసులలో మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులను సంబంధిత ఎనిమిదవ అడిషనల్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్ట్ లో ప్రవేశపెట్టగా, గౌరవ న్యాయమూర్తి గారు ఒక్కొక్కరికి రూ.10,000/- చొప్పున జరిమానా విధించడం జరిగింది.
- ✔ ది.02-02-2024 వ తేదిన 2వ మరియు 4వ ట్రాఫిక్ పోలీసు వారు మొత్తం 26 కేసులలో మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులను సంబంధిత ఎనిమిదవ అడిషనల్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్ట్‌లో ప్రవేశపెట్టగా, గౌరవ న్యాయమూర్తి గారు ఒక్కొక్కరికి రూ.10,000/- చొప్పున జరిమానా విధించడం జరిగింది.
- ✔ ది.03-02-2024 వ తేదిన 5వ ట్రాఫిక్ పోలీసు వారు మొత్తం 62 కేసులలో మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులను VIవ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ వారి న్యాయస్థానంలో ప్రవేశపెట్టగా, గౌరవ న్యాయమూర్తి గారు, 55 మంది వ్యక్తులకు ఒక్కొక్కరికి రూ.10,000/- చొప్పున మరియు మిగిలిన 7 గురు వ్యక్తులకు ఒక్కొక్కరికి రూ.15,000/- చొప్పున జరిమానా విధించడం జరిగింది.
- ✔ ది.05-02-2024 వ తేదిన 1వ ట్రాఫిక్ పోలీసు వారు మొత్తం 117 కేసులలో మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులను సంబంధిత ఏడవ అడిషనల్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ (రైల్వే) కోర్ట్ లో ప్రవేశపెట్టగా, గౌరవ న్యాయమూర్తి గారు ఒక్కొక్కరికి రూ.10,000/- చొప్పున జరిమానా విధించడం జరిగింది

# పోలీసు వారి హోదాలు, పదవీ గుర్తులు

## (INTRODUCTION TO BADGES OF RANK)

సాయుధ, రక్షక దళాలలో క్రింది స్థాయి మొదలుకొని అత్యున్నత స్థాయివరకు ఎన్నోహోదాలలో ఉద్యోగులు తమ విధులను నిర్వర్తిస్తున్నారు. ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్‌లోనే కాకుండా పోలీస్ వ్యవస్థలోకూడా కానిస్టేబుల్ స్థాయి నుండి డి.జి. & ఐ.జి.పి. వరకు వివిధ హోదాలలో ఉద్యోగులు తమ విధులను నిర్వర్తిస్తున్నారు. అందరూ ధరించే యూనిఫార్మ్ ఖాకీదే అయినప్పటికీ ఆయా హోదాగల అధికారులను గుర్తించుటకు వీలుగా వారు ధరించే యూనిఫారంపై వివిధ రకముల గుర్తులు ఏర్పాటు చేయడమైనది.

**పోలీసు శాఖలో పనిచేసే అధికారులు ఈ క్రింది విధంగా హోదాలు, గుర్తులు కలిగి ఉంటారు.**

**1. డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు (D.G.P.)**

I.P.S. బ్లాక్ అక్షరాలు, క్రాస్ చేసిన కత్తి, మరియు బేటన్, సింహతలాటము, కాలర్ టాబ్స్, పీక్ క్యాప్, క్యాప్ చుట్టూ నీలం పట్టి, మరియు భుజాన నీలం రంగు విజిల్ కార్డు.

**2. అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు (Addl. D.G.P.)**

I.P.S. బ్లాక్ అక్షరాలు, క్రాస్ చేసిన కత్తి, మరియు బేటన్, సింహతలాటము, కాలర్ టాబ్స్, పీక్ క్యాప్, క్యాప్ చుట్టూ నీలం పట్టి, మరియు భుజాన నీలం రంగు విజిల్ కార్డు.

**3. ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు (I.G.P.)**

I.P.S. బ్లాక్ అక్షరాలు, క్రాస్ చేసిన కత్తి, మరియు బేటన్, ఒక నక్షత్రం, కాలర్ టాబ్స్, పీక్ క్యాప్, క్యాప్ చుట్టూ నీలం పట్టి, మరియు భుజాన నీలం రంగు విజిల్ కార్డు.

**4. డిప్యూటి ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు (D.I.G.)**

I.P.S. బ్లాక్ అక్షరాలు, త్రికోణాకారంలో మూడు నక్షత్రాలు, సింహతలాటం, కాలర్ ట్రాబ్స్, పీక్ క్యాప్, నీలం విజిల్ కార్డు.

**5. సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు (S.P.)**

I.P.S. లేక A.P.P.S అక్షరాలు, సింహతలాటం, ఒక నక్షత్రం, పీక్ క్యాప్, నీలం విజిల్ కార్డు, సెలక్షన్ గ్రేడ్ S.P. అయితే రెండు నక్షత్రాలు, కాలర్ ట్యాబ్స్ కూడా వుంటాయి.

**6. అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు (Addl. S.P.)**

I.P.S. లేక A.P.P.S అక్షరాలు, సింహతలాటం, నీలం విజిల్ కార్డు.

**7. అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు (A.S.P.)**

I.P.S. అక్షరాలు, మూడు నక్షత్రాలు, పీక్ క్యాప్, నీలం విజిల్ కార్డు.

**8. డిప్యూటి సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు (D.S.P.) మరియు అసిస్టెంట్ కమాండెంట్ (ఎ.పి.యస్.పి.)**

A.P.P.S. అక్షరాలు, మూడు నక్షత్రాలు, పీక్ క్యాప్, నీలం విజిల్ కార్డు.

**9. ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు సివిల్**

A.P.P. అక్షరాలు, , నీలం మరియు ఎరుపు బ్యాడ్జ్, మూడు నక్షత్రాలు, పీక్ క్యాప్, ఎర్ర విజిల్ కార్డు.

**10. ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు ఆర్మ్‌డ్ రిజర్వు**

A.P.P. అక్షరాలు, నీలం మరియు ఎరుపు బ్యాడ్జ్, మూడు నక్షత్రాలు, పీక్ క్యాప్, ఆకుపచ్చ విజిల్ కార్డు.

**11. రిజర్వ్ ఇన్స్పెక్టర్ – ఎ.పి.యస్.పి.**

A.P.S.P. అక్షరాలు, నీలం మరియు ఎరుపు బ్యాడ్జ్, మూడు నక్షత్రాలు, పీక్ క్యాప్, నలుపు విజిల్ కార్డు.

**12. సబ్ – ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు – సివిల్**

A.P.P. అక్షరాలు, నీలం మరియు ఎరుపు బ్యాడ్జ్, రెండు నక్షత్రాలు, పీక్ క్యాప్, ఎర్ర విజిల్ కార్డు.

**13. సబ్ – ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు – ఆర్మ్‌డ్ రిజర్వు**

A.P.P. అక్షరాలు, నీలం మరియు ఎరుపు బ్యాడ్జీ, రెండు నక్షత్రాలు, పీక్ క్యాప్, ఆకుప విజిల్ కార్డు.

**14. సబ్ – ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు ఎ.పి.యస్.పి**

A.P.S. P. అక్షరాలు, నీలం మరియు ఎరుపు బ్యాడ్జ్, రెండు నక్షత్రాలు, పీక్ క్యాప్, నలుపు రంగు విజిల్ కార్డు.

**15. అసిస్టెంట్ సబ్ – ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు – సివిల్**

A.P.P. అక్షరాలు, నీలం మరియు ఎరుపు బ్యాడ్జ్, ఒక నక్షత్రము, పీక్ క్యాప్, ఎర్ర విజిల్ కార్డు.

**16. అసిస్టెంట్ సబ్ – ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు – ఆర్మ్‌డ్ రిజర్వు**

A.P.P. అక్షరాలు, నీలం మరియు ఎరుపు బ్యాడ్జ్, ఒక నక్షత్రము, పీక్ క్యాప్, ఆకుపచ్చ విజిల్ కార్డు.

**17. అసిస్టెంట్ సబ్ – ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు – ఎ.పి.యస్.పి.**

A.P.S.P. అక్షరాలు, నీలం మరియు ఎరుపు బ్యాడ్జ్, ఒక నక్షత్రము, పీక్ క్యాప్, నలుపు విజిల్ కార్డు.




**18. హెడ్ కానిస్టేబుల్ – సివిల్**

నీలం రంగు పీక్ క్యాప్ – V ఆకారం గల ఎర్ర రంగు భుజం పట్టీ మూడు గీతలు కలది. A.P.P. అక్షరాలు గల స్టెయిన్ లెస్ స్టీల్ గుండీలు, నీలం రంగు విజిల్ కార్డు, నలుపు రంగు తోలు బెల్టు.

**19. హెడ్ కానిస్టేబుల్ – ఆర్మ్‌డ్ రిజర్వు**

ఖాకీ రంగు స్లేచ్ హ్యాట్ – V ఆకారం గల ఆకుపచ్చ భుజం పట్టీ మూడు గీతలు కలది. ఖాకీ గుండీలు, ఆకుపచ్చ విజిల్ కార్డ్, తోలు బెల్టు.

**20. హెడ్ కానిస్టేబుల్ – ఎ.పి.యస్.పి.**

ఖాకీ రంగు స్లేచ్ హ్యాట్ –V ఆకారం గల తెలుపు రంగు భుజం పట్టీ మూడు గీతలు కలది. భుజముపై బెటాలియన్ నంబరులో ఎ.పి.యస్.పి. అను అక్షరాలు, నలుపు విజిల్ కార్డ్ మరియు వెబ్ బెల్ట్.

**21. కానిస్టేబుల్ – సివిల్**

నీలం రంగు పీక్ క్యాప్, A.P.P. అక్షరాలు గల స్టెయిన్ లెస్ స్టీల్ గుండీలు, తోలు బెల్టు, నలుపు విజిల్ కార్డు.

**22. కానిస్టేబుల్ – ఆర్మ్‌డ్ రిజర్వు**

ఖాకీ రంగు స్లేచ్ హ్యాట్, ఖాకీ గుండీలు, తోలు బెల్టు.

**23. కానిస్టేబుల్ – ఎ.పి.యస్.పి.**

ఖాకీ రంగు స్లేచ్ హ్యాట్, భుజంపై బెటాలియన్ నెంబరులో ఎ.పి.యస్.పి. అక్షరాలు, వెబ్ బెల్ట్ మరియు నలుపు విజిల్ కార్డు.

**24. లాఠీ**

లాఠీ 60 సెం.మీ నుండి ఒక మీటర్ కంటే ఎక్కువ పొడవును కలిగి ఉంటుంది. ఒక చివర, కొన్నిసార్లు, మెటల్ పాయింట్ కలిగి ఉంటుంది. లాఠీలు సాధారణంగా క్రౌడ్ కంట్రోల్, గుంపులు మరియు అల్లర్లను చెదరగొట్టడానికి ఉపయోగిస్తారు.

**సాంకేతిక లక్షణాలు:** పొడవు: 1 మీటర్, వ్యాసం: 25 మిమీ, గోడ మందం: 2 మిమీ, హ్యాండ్‌గ్రిప్: ఇది సుమారు 5', గుండ్రని ఆకారంలో ఉంటుంది.

**25. హెల్మెట్**

హెల్మెట్ ప్లాస్టిక్‌తో తయారు చేయబడిన అడ్జస్టబుల్ విజర్‌ను కలిగి ఉంటుంది. హెల్మెట్ సూర్యుడు, గాలి, వర్షం మరియు ఇతరుల నుండి రక్షణను కలిగిస్తుంది, గుంపులు మరియు అల్లర్లను చెదరగొట్టే సమయంలో తలకు ఏటువంటి గాయాలు కలుగకుండా కాపాడుతుంది.

**25. సేఫ్ గార్డ్**

సేఫ్ గార్డ్ అల్లర్లు జరిగే సమయంలో రాళ్లదాడి నుంచి తప్పించుకోవడానికి పోలీసులు ఉపయోగించుకునే పరికరం ఇది పోలీస్ యొక్క బాడీ మొత్తం కవర్ చేస్తూ పోలీసు వారికి ఎటువంటి గాయాలు అవకుండా ఉపయోగపడుతుంది.

# పదవీ విరమణ చేస్తున్న పోలీసు అధికారులకు ఆత్మీయ వీడ్కోలు



**పదవీ విరమణ పొందిన వారి వివరాలు**

1) శ్రీ M.K.V.V.S. సత్యనారాయణ సబ్ ఇన్స్పెక్టర్ నెం-6403, యస్.సి & యస్.టి సెల్
2) శ్రీ సి.హెచ్.హేమచందర్, అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ నెం-1402,అజిత్ సింగ్ నగర్
3) శ్రీ సి.హెచ్.వి.ఎస్.దుర్గారావు, అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ నెం-1404, పటమట
4) శ్రీ యస్.రామ బ్రహ్మారావు, ఏ.ఆర్. అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ నెం-928, సి ఏ.ఆర్
5) శ్రీ జి.సాంబ శివరావు, ఏ.ఆర్. అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ నెం-483,సి ఏ.ఆర్
6) శ్రీ యస్.కె.అబ్దుల్ మాలిక్, హెడ్ కానిస్టేబుల్ నెం-1074, సి.టి.సి,
7) శ్రీ కె.యస్.వి.సత్యనారాయణ, ఏ.ఆర్. హెడ్ కానిస్టేబుల్ నెం-1574, సి ఏ.ఆర్

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించి, కర్తవ్య నిర్వహణలో చిత్తశుద్ధి, అంకిత భావంతో పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు విశిష్ట సేవలందించి పదవీ విరమణ పొందిన ఏడుగురు పోలీస్ అధికారులను నగర పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా టాటా ఐ.పి.ఎస్.గారి ఆదేశాల మేరకు ది.01.02.2024 తేదీన పోలీస్ కమీషనర్ వారి కార్యాలయం నందు అడ్మిన్ డి.సి.పి. శ్రీ మోకా సత్తిబాబు గారు మాట్లాడుతూ, సుదీర్ఘకాలం పాటు పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించినందుకు గాను అభినందించి పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులకు ఆత్మీయ వీడ్కోలు పలికినారు.

# పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు

ఎన్.టి.ఆర్.జిల్లా నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించి, కర్తవ్య నిర్వహణలో చిత్తశుద్ధి, అంకిత భావంతో పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు విశిష్ట సేవలందించి పదవీ విరమణ పొందిన ఇద్దరు పోలీస్ అధికారులను నగర పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా టాటా ఐ.పి.ఎస్.గారి ఆదేశాల మేరకు ది.29.02.2024 తేదీన పోలీస్ కమీషనర్ వారి కార్యాలయం నందు ఇన్‌చార్జ్ అడ్మిన్ డి.సి.పి. శ్రీ కృష్ణ మూర్తి నాయుడు గారు మరియు ఏ.డి.సి.పి.ఎస్.బి. శ్రీ టి.కనకరాజు గార్లు పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులకు ఆత్మీయ వీడ్కోలు పలికినారు.



# జాతీయ రహదారి భద్రతా వారోత్సవాలు



జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకుని గౌరవనీయులైన ఆంధ్ర ప్రదేశ్ డిజిపి. శ్రీ రాజేంద్రనాథ్ రెడ్డి గారి ఆదేశాల మేరకు ఎన్.టి.ఆర్. జిల్లా నగర పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా టాటా, ఐ.పి.ఎస్., గారి సూచనలతో ట్రాఫిక్ డి.సి.పి. శ్రీ కె.చక్రవర్తి గారు, ట్రాఫిక్ ఏ.డి.సి.పి. శ్రీ డి.ప్రసాద్ గార్ల పర్యవేక్షణలో ఒకటవ ట్రాఫిక్ ఏ.సి.పి. శ్రీ జనార్ధన రావు గారి ఆద్వర్యంలో ఒకటవ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శ్రీ వెంకటేశ్వర రావు గారు వారి సిబ్బందితో కలిసి ది.19.02.2024న భవానీపురం పోలీస్ స్టేషన్ పరిదిలోని అట్కిన్‌సన్ స్కూల్ (Atkinson school) నందు విద్యార్ధినీ విద్యార్ధులకు రహదారి భద్రతా నియమాల గురించి మరియు ప్రజలకు రోడ్డు ప్రమాదాల నుండి రక్షణకు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని, "సేఫ్టీ ఫస్ట్ హెల్మెట్ మస్ట్" అను నినాదంతో హెల్మెట్ యొక్క ఆవశ్యకత గురించి అవగాహన కల్పించారు.

# పోగొట్టుకున్న బ్యాగ్‌ను 6 గంటలలోనే ఛేదించిన పోలీసులు

చీరాల పట్న నివాసి అయినా పసల ఉదయమేరి గారు నందిగామ పెళ్లికి వెళ్ళుటకుగాను, నందిగామ బస్సు ఎక్కినట్లు వారి వెంట తెచ్చుకున్న 60 గ్రాముల బ్యాగ్ ను బస్సులో తన వెంట ఉంచుకున్నట్లు, తర్వాత కొద్దిసేపటికి కంచికచర్ల దాటిన తరువాత తన బ్యాగ్ చూచుకొనగా 60 గ్రాముల బంగారం ఉన్న బ్యాగ్ కనిపించడం లేదని సోషల్ మీడియాలో వచ్చిన వార్తకి కంచికచర్ల పోలీస్ సిబ్బంది రెండు టీములుగా విడిపోయి, ఆరు గంటలలో కనబడకుండా పోయిన బంగారము ఉన్న బ్యాగ్ ను వెతికి బాధితురాలికి అప్పగించినారు. సదరు బాధితురాలు పోలీస్ వారు స్పందించిన తీరును, తన బంగారాన్ని వెతికి తనకి అప్పగించినందుకు ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ కమీషనర్ గారికి మరియు అధికారులకు, సిబ్బందికి బాధితురాలు కృతజ్ఞతలు తెలియపరచుకున్నారు.



# దామోదరం సంజీవయ్య గారి 103వ జయంతి



ది. 14.02.2024 వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తొలి దళిత ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య గారి 103వ జయంతి వేడుకను విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ వారి కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విజయవాడ నగర పోలీసు కమీషనర్ శ్రీ కాంతి రాణా టాటా ఐ.పి.ఎస్. గారి ఆదేశాల మేరకు లా & ఆర్డర్, డి.సి.పి. శ్రీ ఎం.కృష్ణ మూర్తి నాయుడు, ఎ.డి.సి.పి., అడ్మిన్ & క్రైమ్., దామోదరం సంజీవయ్య గారి చిత్రపటానికి పూలమాల వేసినారు. డా॥ కె. స్రవంతి రాయ్, ఎ.సి.పి. క్రైమ్ & దిశ మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీస్ కమీషనర్ కార్యాలయంలో స్పందన కార్యక్రమం



ప్రజా సమస్యల సత్వర పరిష్కార వేదిక "స్పందన" కార్యక్రమం ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి 12:30 గంటల వరకు ఎన్.టి. ఆర్. జిల్లా పోలీస్ కమీషనర్ వారి కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుంది. శ్రీ కాంతి రాణా టాటా, ఐ.పి.ఎస్. గారి ఆదేశాల మేరకు డి.సి.పి. శ్రీ కె.శ్రీనివాస రావు ఐ.పి.ఎస్. గారు స్పందన కార్యక్రమాన్ని నిర్వహించి బాధితుల నుండి ఫిబ్రవరి నెలలో మొత్తం 209 ఫిర్యాదులును స్వయంగా స్వీకరించడం జరిగినది.

